స్మార్ట్ పోలీస్ సేవలు

'హాక్ ఐ'తో నేరస్థుల గుట్టు రట్టు

పనివాళ్ల నేర చరిత్ర తెలుసుకోవడంలో ఎంతో ఉపయోగం

(రాయలసీమ సమయం ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 11 : అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి నేరస్థులను పట్టుకోవడంతో రాష్ట్ర పోలీసులు దేశంలోనే ముందున్నారు. పోలీస్ శాఖ అందుబాటులోకి తీసుకొచ్చిన సాంకేతికతను ఉపయోగించి ప్రజలు కూడా ఎన్నో రకాల పోలీసింగ్ సేవలు(స్మార్ట్‌గా) పొందవచ్చన్నారు రాచకొండ సీపీ మహేష్ భగవత్. సిటిజన్ ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా పోలీసులు ప్రజలకు అందించిన బ్రహ్మాస్త్రం 'హాక్ ఐ అప్లికేషన్' అని అన్నారు. ఇటీవల ఇళ్లలో పనివాళ్లుగా చేరుతున్న కొంతమంది అవకాశం చూసి చోరీలకు పాల్పడుతున్నారు. అవసరమైతే యజమానులను హత్య చేసి అందినంత దోచుకుంటున్నారు. ఇలాంటి ఘటనలు నగరంలో అనేకం వెలుగులోకి వస్తున్నాయి. నేపాల్ దొంగల ముఠాల వాళ్లు ఇళ్లలో పనివారిగా చేరి యజమానులకు భోజనంలో మత్తుమందు కలిపి ఇస్తున్నారు. తర్వాత కోట్ల రూపాయలు కాజేస్తున్నారు. పనివాళ్లను పెట్టుకునేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సీపీ సూచించారు. వారి వివరాలు తెలుసుకోవడానికి 'హాక్ ఐ' అప్లికేషన్ ఉపయోగపడుతుందన్నారు.

ఖర్చులేకుండా ఫోన్‌కే సమాచారం

హాక్ ఐ అప్లికేషన్ ద్వారా పైసా ఖర్చులేకుండా నేరస్థుల భరతం పట్టొచ్చు.. ఫోన్‌కే పూర్తి సమాచారం వస్తుందని సీపీ తెలిపారు. యజమాని చేయాల్సింది హాక్ ఐ అప్లికేషన్‌లో వివరాలు నమోదు చేయడమే అన్నారు. ఉదాహరణకు ఒక ఇంటి యజమాని పనివాళ్లను చేర్చుకోవడానికి ముందు వారి పూర్తివివరాలు, ఆధార్‌కార్డు, ఫోన్ నంబర్‌లు సేకరించాలి. స్మార్ట్‌ఫోన్‌లో తెలంగాణ పోలీస్ శాఖకు చెందిన హాక్ ఐ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని రిజిస్టర్ అవ్వాలి. తర్వాత కమిషనరేట్ ఆప్షన్‌లోకి వెళ్లి సంబంధిత కమిషనరేట్‌ను ఎంచుకొని క్లిక్ చేయాలి. అందులో మొత్తం 9 రకాల పోలీస్ సేవలు అందుబాటులో ఉంటాయి. వాటిలో 4వ ఆప్షన్ ఎంచుకోవాలి. పనివాళ్లకు సంబంధించిన దానిపై క్లిక్ చేసి అందులో వారి వివరాలు యాప్‌లో తెలిపిన విధంగా నమోదు చేయాలి. సబ్‌మిషన్ తర్వాత.. నమోదు చేసిన సమాచారం వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు వెళ్తుంది. పోలీసులు ఆ వ్యక్తి గురించి ఆరా తీస్తారు. పూర్తి సమాచారం తెలుసుకున్న తర్వాత అతడికి క్రిమినల్ హిస్టరీ ఉంటే దానిని హాక్ ఐ అప్లికేషన్ ద్వారా మీ స్మార్ట్ ఫోన్‌కు పంపిస్తారు. పైసా ఖర్చులేకుండానే మీరు పనిలో పెట్టుకో వాలనుకున్న వారికి క్రిమినల్ హిస్టరీ ఉంటే ఆ విషయం మీకు తెలిసిపో తుంది. అప్పుడు వారిని పనిలో పెట్టు కోవాలా.. వద్దా? అనేది నిర్ణయించు కోవచ్చు.

15 లక్షల మంది డౌన్‌లోడ్

2015లో అందుబాటులోకి వచ్చిన ఈ అప్లికేషన్‌ను ఇప్పటి వరకు రాష్ట్రంలో సుమారు 15 లక్షల మంది డౌన్‌లోడ్ చేసుకున్నట్లు తెలుస్తోంది. దాని ద్వారా పోలీస్ సేవలు పొందుతున్నవారు మాత్రం చాలా తక్కువ. బహుళ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని అందుబాటులోకి తీసుకొచ్చిన ఈ అప్లికేషన్ మహిళల భద్రత, రక్షణకు ఎంతో ఉపయోగపడుతుంది. మహిళలు లైంగిక వేధింపులకు గురైనప్పుడు, అపాయంబారిన పడినప్పుడు ఈ యాప్‌లోని ఎస్‌ఓఎస్ బటన్ క్లిక్ చేస్తే సమాచారం ఆ పరిధిలో ఉన్న పోలీస్ స్టేషన్‌తో పాటు, కుటుంబ సభ్యులకు, స్నేహితులు, మొత్తం ఐదుగురికి వెళ్తుంది. దగ్గరలో పోలీస్ పెట్రో లింగ్ సిబ్బంది వెంటనే ఘటనాస్థలా నికి చేరుకొని బాధితులకు రక్షణ కల్పి స్తారు.

ఈ-పంట ప్రక్రియ పూర్తి!

ఖరీఫ్‌లో 5,10,000 ఎకరాల నమోదు ◆ రబీ సాగుపై అధికారుల దృష్టి



(రాయలసీమ సమయం ప్రతినిధి)

ఒంగోలు, నవంబర్ 11 : జిల్లాలో ఖరీఫ్‌లో సాగైన పంటల వివరాలు మొత్తం ఈ-పంట ద్వారా ఆన్‌లైన్‌లో నిక్షిప్తమయ్యాయి. అధికారులు నమోదు చేసుకున్న పంటల వివరాలను ఆయా రైతుభరోసా కేంద్రాల దగ్గర జాబితా రూపంలో అందుబాటులో ఉం చారు. రైతు పేరు, విస్తీర్ణం, సర్వేనంబరు తదితర వి వరాలను దానిలో పొందుపరి చారు. రైతులు తమ పం ట వివరాలను పరిశీలించుకుని ఏవైనా అనుమానా లుంటే రైతుభరోసా కేంద్రాలలో ఉండే వ్యవసాయ స హాయకుడి ద్వారా పరిష్కరించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఖరీఫ్‌లో పంటల సాధారణ విస్తీర్ణం 5,35,252 ఎకరాలు కాగా 5,10,000 ఎకరాలలో సాగైన పంటల వివరాలను నమోదు చేశారు. 1,62,000 మంది రైతులు తమ సాగు వివరాలను రికార్డుల్లోకి ఎక్కించుకున్నారు. వెబ్‌ల్యాండ్ లాంటి సాంకేతిక సమ స్యల వల్ల కొంతమంది రైతుల పంటల వివరాలను ఈ-పంటలో నమోదు చేయడం వీలుపడలేదని, ఆ సమస్యలు రెవెన్యూపరంగా పరిష్కారం కావాల్సి ఉందని అధికారులు చెబుతున్నారు

నమోదుతోనే ప్రయోజనం

ప్రభుత్వం నుంచి రైతు ఏ రాయితీ పొందాలన్నా దానికి ప్రామాణికంగా ఈ-పంటనే అధికారులు తీసుకోనున్నారు. పంటల బీమా పొందాలన్నా, విపత్తులతో సంభవించే పంట నష్టాలకు ఇన్‌పుట్ సబ్సిడీ రైతులకు అందాలన్నా ఈ-పంటలో తమ సాగు వివరాలను ప్రభుత్వం తప్పనిసరి చేసింది. రైతులు పండించిన పంటలను మద్దతు ధరకు అమ్ముకోవాలన్న కూడా దాని లో నమోదు అయ్యి ఉండాల్సిందే. మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న, సజ్జల కొనుగోళ్లను ఇప్పటికే ప్రారంభించారు. వీటి కొనుగోళ్లను కూడా ఈ-పంట ఆధారంగానే జరపనున్నారు

నిరంతర ప్రక్రియ..

జిల్లాలో ఖరీఫ్ సీజన్ ఆలస్యంగా ప్రారంభమయినప్పటికీ సాధారణ విస్తీర్ణంలో దాదాపు 95 శాతం ఈ-పంటలో నమోదు చేశారు. రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుని చేయాల్సిన ప్రక్రియ కావడం తో ఆరంభంలో మందకొడిగా సాగింది. సర్వర్ సమస్య లు, ఇతర సాంకేతిక పరమైన ఇబ్బందులు కూడా ఎ దురయ్యాయి. అంతేకాక రైతులు అందుబాటులో ఉం డకపోవడం కూడా అడ్డంకిగా మారింది. వ్యవసాయశా ఖ అధికారులు, రెవెన్యూ సిబ్బందితో సమన్వయం చే సుకుని తరువాత వేగంగా ఈ ప్రక్రియను పూర్తి చేశారు. అంతేగాక తమ పంటను నమోదు చేసుకోని రై తులు, రైతుభరోసా కేంద్రాల్లో సంప్రదించాలని అధికా రులు చెబుతున్నారు. రైతులకు ఈ-పంటపై అవగా హన కల్పించడంతో వారే స్వయంగా ముందుకు వచ్చి తమ పంటల వివరాలను నమోదు చేయించుకుంటు న్నారని యంత్రాంగం చెబుతోంది. ఖరీఫ్ పూర్తవడంతో అధికారు లు రబీలో సాగయ్యే పంటల వివరాల న మోదుపై దృష్టి పెట్టారు. ఇది నిరంతరం సాగే ప్ర క్రియ అని, ఇప్పటికీ ఎవరైనా రైతులు ఈ-పంటలో న మోదు చేసుకోకపోతే రైతుభరోసా కేంద్రాలను సంప్ర దించాలని అధికారులు సూచిస్తున్నారు.

కొవిడ్ నుంచి కోలుకున్నా...

నెలల తరబడి వెన్నాడుతున్న సమస్యలు

జాగ్రత్తగా ఉండాలంటున్న వైద్యులు



(రాయలసీమ సమయం ప్రతినిధి)

విశాఖపట్నం, నవంబర్ 11 : కరోనా నుంచి కోలుకుని నెలలు గడుస్తున్నా... కొంతమందిని ఇంకా అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. ముఖ్యంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, అలసట, ఆందోళన, హ్యాపీ హైపాక్సియా, రక్తంలో క్లాట్స్...వంటివి ఎక్కువగా కనిపిస్తున్నట్టు వైద్యులు పేర్కొంటున్నారు. చిన్నపాటి జాగ్రత్తలు తీసుకోవడం, రెగ్యులర్‌గా పరీక్షలు చేయించుకోవడం ద్వారా ఇటువంటి సమస్యల నుంచి బయటపడవచ్చునని చెబుతున్నారు.

మచ్చ మాదిరిగా ఫైబ్రోసిస్..

చర్మంపై దెబ్బ తగిలి తగ్గిపోయిన తరువాత మచ్చ ఏర్పడినట్టుగానే వైరస్ నుంచి కోలుకున్న చాలామంది ఊపిరితిత్తుల్లో ఫైబ్రోసిస్ ఫార్మ్ అవుతోంది. వైరస్ ఇన్‌ఫెక్షన్ వల్ల ఇది ఏర్పడుతోంది. ఫైబ్రోసిస్ ఫార్మ్ అయిన చాలామందిలో ఆయాసం కనిపిస్తోంది. ఈ ఆయాసం సాధారణంగా కనిపించే ఆయాసం మాదిరిగా కాకుండా భిన్నంగా ఉంటోంది. కొందరిలో ఆయాసం బయటకు కనిపించకుండా నే... రక్తంలో ఆక్సిజన్ లెవెల్స్ పడిపోయి... ఒక్కసారిగా కూలబడిపోయేలా చేస్తోంది. కొన్ని సందర్భాల్లో ప్రాణాపాయం కూడా సంభవిస్తోంది. దీన్నే హ్యాపీ హైపాక్సియాగా వైద్య నిపుణులు చెబుతున్నారు. దీంతోపాటు కొందరికి ఛాతీనొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలు కనిపిస్తున్నాయి.

దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు జాగ్రత్తగా ఉండాలి...

కేన్సర్, షుగర్, బీపీ వంటి సమస్యలతో దీర్ఘకాలికంగా బాధపడుతున్నవారితో పాటు, అరవై ఏళ్ల దాటిన వారిలో ఎక్కువగా ఫైబ్రోసిస్ ఫార్మ్ అవుతున్నట్టు వైద్యులు పేర్కొంటున్నారు. అటువంటి వ్యక్తులు పూర్తిగా కోలుకునేంత వరకూ వైద్యం చేయించుకోకపోయినా, తగ్గిపోయిందన్న భావనలో నిర్లక్ష్యం చేసి బయట తిరిగేసినా వైరస్ తిరగబెట్టే (రెండోసారి సోకడమో, శరీరంలో మందుల వల్ల సప్రస్ అయిన వైరస్ మళ్లీ పుంజుకోవడమో) ప్రమాదముందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఈ సమస్యలతో బాధపడే 90 శాతం మందిలో ఫైబ్రోసిస్ ఫార్మ్ అవుతున్నట్టు వైద్యులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా అటువంటి సమస్యలతో ఇబ్బందిపడేవారు వైరస్ నుంచి కోలుకున్న తరువాత కనీసం మూడు నెలలపాటు ఇంటికే పరిమితం కావాలని, జన సంచారం ఎక్కువగా వుండే ప్రాంతాలకు దూరంగా వుండాలని సూచిస్తున్నారు. ఇక వైరస్ బారినపడి కోలుకున్న కొందరిలో రక్తం గడ్డకట్టి మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్‌కు కారణమవుతున్నట్టు నిపుణులు పేర్కొంటున్నారు.

విరేచనాలు..వికారం..

వైరస్ నుంచి కోలుకున్న కొంతమందిలో తీవ్రమైన అలసట, విరేచనాలు, వికారం వంటివి కనిపిస్తున్నట్టు వైద్య నిపు ణులు పేర్కొంటున్నారు. అయితే, వీటిని చాలామంది సాధారణ సమస్యలుగా భావించి మందులు వినియోగించి నమ న్యను జఠిలం చేసుకుంటున్నారు. ఎక్కువ శాతం మందిలో ఇవి పోస్ట్ కొవిడ్ లక్షణాలుగానే కనిపిస్తున్నట్టు వైద్యులు పేర్కొంటున్నారు. మరి కొందరిలో సాధారణ పనులు చేసుకోవ డానికి ఇబ్బంది కలిగేంత నీరసం ఉంటోందంటు న్నారు.

దీపాల సందడి

మార్కెట్‌లో రకరకాల ప్రమిదల విక్రయాలు

(రాయలసీమ సమయం ప్రతినిధి)

ఏలూరు, నవంబర్ 11 : హైందవ సంప్రదాయంలో దీపాలకు అత్యం త విశిష్టత ఉంది. దీపావళి మొదలుకుని కార్తీక మాసంలో ప్రతిరోజు దీపాలను ప్రమిదలతో వెలిగించడం ఆనవాయితీగా వస్తోంది. దీపావళి వస్తుందం టేనే మార్కెట్లు హడావుడిగా ఉంటాయి. దీపావళి రోజున ఉదయమే ఇంట్లో లక్ష్మీ పూజ నిర్వహించి సాయంత్రం పిల్లలతో గోగికాడలతో దివిటీలు వెలి గించి ప్రమిదలతో దీపాలు వెలిగిస్తారు. కొవిడ్ వైరస్ నేపథ్యంలో ఈఏడాది బాణసంచా కొనుగోలుకు ప్రజలు మొగ్గు చూపడం లేదని చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో ఎక్కువ దీపాలతో పండుగ జరుపుకునే అవకాశం ఉంది. ఈ క్రమంలో దీపావళి నాలుగు రోజులు ఉండగానే జనం ప్రమిదలను కొనుగోలు చేస్తున్నారు. ప్రమిదలను వివిధ కళారూపాలతో కళా కారులు తీర్చిదిద్ది మార్కె ట్‌లో అమ్మకాలు సాగిస్తున్నారు. గతం కంటే ఈసారి ప్రమిదల అమ్మకాలు ఎక్కువగా జరిగే అవకాశాలున్నాయని విక్రయదారులు చెబు తున్నారు. నగరం లోని పలు ప్రాంతాల్లో రోడ్ల పక్కన ప్ర మిదల అమ్మకాలు చేస్తున్నారు. చెన్నై, కోల్‌కత్తాలో తయారుచేసిన డిజైన్డ్ ప్రమిదలను అమ్మకాలు చేస్తున్నారు. డజను ప్రమి దలు రూ.80 వరకు ధరలు పలుకుతున్నా యి. చెన్నైలో తయారు చేసిన 5 రకాల ప్రమిదలు రూ.30 నుంచి రూ.70 వరకు ధర ఉంది. సాధా రణ డిజైన్ ప్రమిదలు డజను రూ.60కి అమ్ముతున్నారు. ఇక ఐదు వత్తుల స్టాండ్ ను, గణపతి, లక్ష్మీదేవి విగ్రహాలతో త యారు చేసిన ప్రమిదల రూపాన్ని, వాటర్‌లో ఉండే ప్రమిదల స్టాండ్‌ను రూ.250 అమ్ముతున్నారు. లక్ష్మీ దేవి రూపంతో ఉన్న ప్రమిదలు రూ.200 నుంచి రూ.500 వరకు ఉన్నాయి.

దీపారాధన స్టాండ్‌లు స్టెప్-1 అయితే రూ.125, స్టెప్-2 అయితే రూ.350లకు విక్రయిస్తు న్నారు. ఇక సాధారణ మట్టి ప్రమిదలనూ అమ్ముతున్నారు. ధరలు అందరికీ అందుబాటులోనే ఉన్నాయని ఇటు వ్యాపారులు, అటు వినియోగదారులు కూడా చెబుతున్నారు.

అన్‌లాక్‌లో అసంఘటిత కార్మికులు

తక్కువ జీతాలతో ఇబ్బందులు

అప్పులతో మరింత అధ్వాన్నం

24శాతం మందికి వేతనాలే లేవు

యాక్షన్ ఎయిడ్ నివేదిక

న్యూఢిల్లీ, నవంబర్ 11 (న్యూస్ పల్స్): కేంద్రం నిర్ణయాలు కార్మికులను ఎంత ఇబ్బందుల పాల్జేస్తున్నాయో తెలిపే మరొక ప్రత్యక్ష ఉదాహరణ ఇది. రాష్ట్ర ప్రభుత్వాలు, పరిస్థితులను సంప్రదించకుండా మోడీ సర్కారు దేశవ్యాప్తంగా లాక్‌డౌన్ విధిస్తూ తీసుకున్న నిర్ణయం వలస కార్మికులు, పేదలు, సామాన్య ప్రజలను ఎంత కష్టాలకు గురిచేసిందో విదితమే. అయితే, ఆ లాక్‌డౌన్ ముగిసి అన్‌లాక్ దశలు వచ్చాయి. కానీ, మోడీ సర్కారు మాత్రం లాక్ డౌన్ వైఫల్యం నుంచి పాఠాలుగా నేర్వలేదు. అన్‌లాక్ దశల్లోనూ దేశవ్యాప్తంగా ప్రజలు, కార్మికులు, ప్రయివేటు, కాంట్రాక్టు ఉద్యోగులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా అసంఘటిత రంగంలోని కార్మికుల పరిస్థితి చాలా దారుణంగా ఉన్నది. అసంఘటితరంగ కార్మికులపై దృష్టి సారించిన 'యాక్షన్ ఎయిడ్ అసోసియేషన్ ఇండియా' ఒక ఫ్యాక్ట్ షీట్‌ను తయారు చేసింది. ఇందులో కార్మికుల జీవితాలను మెరుగుపర్చడంలో విఫలమవుతున్న ప్రభుత్వాల లోపాలను ఇది బహిర్గతం చేసింది.

అన్‌లాక్ దశల్లోనూ వీరి జీవితాలు మారలేదు. కొందరికి జీతాలు సమయానికి అందక, మరికొందరికి అందినా.. అది సగమే కావడం, ఇంకొందరికైతే అసలు జీతమే అందకపోవడం గమనార్హం. అసంఘటిత రంగ కార్మికులపై కోవిడ్-19, లాక్‌డౌన్ ప్రభావం, ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ నివేదికను తయారు చేశారు. ఈ సర్వేను ఆగష్టు, సెప్టెంబర్ నెలల్లో (అన్‌లాక్ 3.0 సమయంలో) 23 రాష్ట్రాలు, ఐదు కేంద్రపాలిత ప్రాంతాల్లో నిర్వహించారు. 402 జిల్లాల్లో 16,900 మంది కార్మికులు ఇందులో పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. జీవనోపాధి, వేతనాలు, పొదుపులు, వ్యయం, సామాజిక భద్రతా పథకాలు ఇతర అనేక సమస్యలు ఈ సర్వేల్లో వెల్లడయ్యాయి.

జీవనోపాధి లేదు..!

యాక్షన్ ఎయిడ్ సమాచారం ప్రకారం.. మొదటి దశ సర్వేతో పోలిస్తే ఉపాధిలో గణనీయమైన పెరగుదలను చూపుతున్నది. అయితే, సర్వేలో పాల్గొన్న 48శాతం మంది కార్మికులు తామింకా నిరుద్యోగులమేనని వెల్లడించడం గమనార్హం. 10శాతం మంది మాత్రమే పూర్తికాల ఉపాధిని నివేదించారు. ఇక 42శాతం మంది పార్ట్‌టైంలో ఉద్యోగం లేదా అన్‌లాక్ దశల్లో అప్పుడప్పుడు పనిచేశామని చెప్పారు.

'తిండికి కష్టమే.. రుణాలే దిక్కు'

68శాతం మంది తక్కువ లేదా చాలినంత ఆహారం లభించలేదని నివేదించారు. ఈ సంఖ్య పట్టణ ప్రాంతాల్లో 67శాతం కంటే ఎక్కువ, గ్రామీణ ప్రాంతాల్లో 68శాతం మంది ఉన్నట్లు తెలిసింది. వేతనాలు తగ్గడం, పొదుపు మందగించడం వంటి కారణాలతో కార్మికులు రుణాలపై ఎక్కువగా ఆధారపడ్డారు. దాదాపు 39 శాతం మంది కార్మికులు తమను తాము కాపాడుకోవడానికి రుణాలు తీసుకోవాల్సి ఉన్నదని నివేదించారు. ఈ సంఖ్య పట్టణ ప్రాంతాల్లోని కార్మికుల్లో 47 శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 36శాతంగా ఉన్నది.

లాక్‌డౌన్‌కు ముందు పనికోసం వలస వచ్చిన దాదాపు 57శాతం మంది కార్మికులు పని కోసం వలస వెళ్లే బదులుగా తమ జిల్లాల్లోనే ఉండాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. ఈ కార్మికులలో 61శాతం మంది కోవిడ్-19 భయం కారణంగా తిరిగి ఉండాలని కోరుకోగా.. 20శాతం మంది తమ వలసల తర్వాత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవడం గురించి ఆందోళన చెందుతున్నామని చెప్పారు.

'చాలా తక్కువ వేతనాలు'

ఒకవైపు, దేశవ్యాప్తంగా ఉపాధి ఇప్పటికీ లాక్‌డౌన్‌కు ముందున్న స్థాయికి చేరుకోలేదు. మరోవైపు కార్మికులు అందుకున్న నెలవారీ వే తనాలు కూడా చాలా తక్కువగా ఉన్నాయి.

వాతావరణ మార్పులతో ప్రమాదమే

న్యూఢిల్లీ, నవంబర్ 11 (న్యూస్ పల్స్): ప్రపంచవ్యాప్తంగా రోజురోజుకూ వాతావరణ మార్పులు వేగంగా సంభవిస్తున్నాయి. ఉష్ణోగ్రతల్లో పెరుగుదల, కార్చిచ్చులు, గాలిలో నాణ్యత లోపించడం, కాలుష్యం వంటి మార్పులు చోటుచేసుకుంటున్నాయి. అయితే, ఇలాంటి వాతావరణ మార్పులు మానవాళికి అత్యంత ప్రమాదకరంగా మారనున్నది. ఈ విషయాన్ని ఓ అధ్యయనం ద్వారా శాస్త్రవేత్తలు వెల్లడించారు. మార్పుల కారణంగా క్యాన్సర్ రేటు అధికంగా నమోదవుతున్నదనీ, ముఖ్యంగా ఊపిరితిత్తులు, చర్మ, జీర్ణాశయాంతర క్యాన్సర్లతో ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన మరణాలు సంభవిస్తాయని హెచ్చరించారు. ఈ అధ్యయనాన్ని 'ది లాన్సెట్ అంకాలజీ' జర్నల్‌లో ప్రచురించారు. మేజర్ క్యాన్సర్లపై గ్లోబల్ వార్మింగ్ ఎఫెక్ట్ నుంచి భవిష్యత్తు ప్రభావాలకు సంబంధించి సినాప్సిస్‌ను ఇందులో పొందుపరిచారు. అయితే, గ్లోబల్ క్యాన్సర్ పరిస్థితికి సంబంధించిన ఒక లోతైన సవాలు ఎదురయ్యే అవకాశం ఉన్నదని శాస్త్రవేత్తలు ఇందులో హెచ్చరించారు. ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో అంతరాయం కారణంగా ఇది ఏర్పడవచ్చని చెప్పారు. క్యాన్సర్‌ను గుర్తించడం, చికిత్స వంటివి ఆరోగ్యసంరక్షణ రంగానికి అవసరమని వివరించారు. "వాతావరణ మార్పులను తగ్గించడానికి యావత్ ప్రపంచం యుద్ధం చేస్తోంది. అయితే, గ్రీన్‌హౌజ్ గ్యాసెస్ ఉద్గారాలను తగ్గించే దారిలో అంతర్జాతీయ సమాజం లేదు" అని ఈ అధ్యయనానికి నేతృత్వం వహించిన యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియాకు చెందిన రాబర్ట్ ఏ హియట్ తెలిపారు. వాతావరణ మార్పులపై తక్షణ చర్య లేనంతవరకు మానవ ఆరోగ్యంపై దీని ప్రభావం ఇలాగే కొనసాగుతుందని అంచనా వేశారు. అధిక ఉష్ణోగ్రతలు, నాణ్యతలేని గాలి, కార్చిచ్చులు వంటివి శ్వాసకోశ, గుండె సంబంధ రోగాలకు దారితీస్తాయని హెచ్చరించారు. ఉష్ణోగ్రతలు, వర్షపాతాల్లో మార్పుల కారణంగా మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు పెరిగి వ్యాపించే ప్రమాదమున్నదని అధ్యయనం పేర్కొన్నది. అసాధారణ వాతావరణ పరిస్థితులు మరణాలు, గాయాలు, ఆరోగ్య సంరక్షణలో అంతరాయానికి దారి తీస్తాయని శాస్త్రవేత్తలు వివరించారు. అయితే, 21వ శతాబ్దంలో ప్రపంచవ్యాప్త మరణాల్లో.. క్యాన్సర్ ప్రధాన కారణంగా ఉండొచ్చని అంచనా. పరిశోధకులు వెల్లడించిన సమాచారం ప్రకారం.. ఆహార సరఫరాలో మార్పుల ఫలితంగా 2050 నాటికి ప్రపంచవ్యాప్తంగా ఐదు లక్షల కంటే ఎక్కువ మరణాలు (క్యాన్సర్ మరణాలతో పాటు) సంభవించవచ్చని అంచనా. క్యాన్సర్ నియంత్రణకు సంబంధించి ఆరోగ్య సంరక్షణ వ్యవస్థల మౌలికరంగం మీద అధిక అంతరా యాలు పడొచ్చని హెచ్చరిస్తున్నారు.

ఫారం నెం.INC - 26

కంపెనీల రూల్ 30 ప్రకారం (పబ్లిసం) నియమాలు, 2014 నా ముందు కేంద్ర ప్రభుత్వం సౌత్ ఈస్ట్ రీజియన్

యొక్క (4) యొక్క సబ్జెక్ట్ విషయంలో కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 13 మరియు యొక్క నియమం 30 యొక్క ఉప-నియమం (5) యొక్క నిబంధన (ఎ) కంపెనీల (ఇన్కార్పొరేషన్) నిబంధనలు, 2014 ఫ్లోరా కార్పొరేషన్ లిమిటెడ్ విషయంలో దాని రిజిస్టర్డ్ కార్యాలయాన్ని కలిగి ఉంది సర్వే నెం.818 మరియు 834 వద్ద, బొడువానిపాలెం గ్రామం, కోర్సింపాడు మండలం, ప్రకాశం, ఎపి -5323212. (పిటిషనర్) దీని ద్వారా సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వబడుతుంది సంస్థ తయారు చేయాలని ప్రతిపాదించింది కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు కంపెనీల చట్టంలోని సెక్షన్ 13 కింద, యొక్క మార్పు యొక్క ధృవీకరణ కోరుతూ 2013 అసోసియేషన్ యొక్క మెమోరాండం ప్రత్యేక తీర్మానం ప్రకారం కంపెనీ అదనపు సాధారణ జనరల్ వద్ద ఉత్తీర్ణత ఎనేబుల్ చెయ్యడానికి 09/11/2020న నమావేశం జరిగింది నంస్థ తన రిజిస్టర్డ్ కార్యాలయాన్ని మార్చడానికి "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం" నుండి "రాష్ట్రం" వరకు యొక్క తెలంగాణ ".

ఆసక్తి ఉన్న ఏ వ్యక్తి అయినా యొక్క ప్రతిపాదిత మార్పు ద్వారా ప్రభావితమైంది సంస్థ యొక్క రిజిస్ట్రర్ కార్యాలయం బట్వాడా చేయవచ్చు MCA-21 పోర్టల్ (www.mca.gov.In)లో పెట్టుబడిదారుల ఫిర్యాదు ఫారమ్ లేదా కారణాన్ని దాఖలు చేయడం ద్వారా యొక్క రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా పంపబడుతుంది లేదా పంపండి అతని / ఆమె అభ్యంతరాలను అఫిడవిట్ మద్దతు ఇస్తుంది అతని / ఆమె ఆసక్తి యొక్క స్వభావాన్ని పేర్కొంటూ మరియు సౌత్ ఈస్ట్ కు వ్యతిరేకత చిరునామా వద్ద ప్రాంతీయ డైరెక్టర్: 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగుడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయత్ నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ, హైదరాబాద్ - 500068 తేదీ 14 రోజుల్లోపు ఈ నోటీసు యొక్క కాపీతో కావీ వద్ద రిజిస్ట్రర్డ్ కార్యాలయంలో దరఖాస్తుదారు సంస్థ క్రింద పేర్కొన్న చిరునామా : నివాని - సర్వే నెం.818 మరియు 834, బోడువానిపాలెం విలేజ్, కోర్సాడు మండలం, ప్రకాశం, ఎపి -5323212.

దరఖాస్తుదారు కోసం మరియు వారి తరపున
సం/-
తేదీ: 12/11/2020 ద్రాజేష్ గాంధీ
స్థలం: ప్రకాశం (హోల్ టైమ్ డైరెక్టర్)